

# రామచంద్రుడి అనుగ్రహంతోనే సుఫలా యాత్ర

త్రిదండి చిన్నజీయర్ స్వామి

అందరికి ఆరోగ్యం... భూమికి, రైతులకు, సమాజం కోసమే సుఫలా యాత్రను చేపట్టినట్లు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని సిద్దార్థ యోగ. విద్యాలయంలో మంగళవారం పాదయాత్ర ను ప్రారంభించారు.

05

నేలకొండపల్లి, మహా


W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక







ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

21-1-2026




# పులి కలకలం!

### దాడి చేసిన జంతువు ఏదన్నది అధికారికంగా ఇంకా ధృవీకరణ కాలేదు

**అయితే పశువులపై జరిగిన దాడి తీరు సాధారణ అడవి జంతువుల దాడిలా లేదని గ్రామస్థుల అభిప్రాయం**

**పులి దాడిని గుర్తుచేసే ఆనవాళ్లతో గ్రామమంతా భయంతో బిక్కుబిక్కుమంటున్న పరిస్థితి**

అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో పులులు సంచరించినట్లు వచ్చిన సమాచారంతో ప్రజలు తీవ్ర భయాందోళనలో జీవిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన పశువులపై దాడి ఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామ చివరలోని ఓ ఇంటి పక్కన సోడెం నాగేశ్వరరావుకు చెందిన ఆవుపై దాడి జరగగా, దూడను చంపి అడవిలోకి ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఘటన స్థలంలో పులి పంజాలను పోలిన పాదముద్రలు కనిపించడంతో ఇది పులి దాడి అయ్యే అవకాశం ఉందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దాడి జరిగిన తీరును చూసినవారు ఇది సాధారణ అడవి జంతువు పని కాదని చెబుతున్నారు.

02

అశ్వారావుపేట, మహా

## భయం గుప్పెట్లో గ్రామస్తులు

ఈ ఘటన తర్వాత కావడిగుండ్ల గ్రామంలో భయం పాతుకు పోయింది. బయటకు రావడానికి ప్రజలు వెనుకంజ వేస్తున్నారు. పశువులకే ఇలా జరిగితే, మనుషులపై దాడి జరిగితే పరిస్థితి ఏమవుతుంది? అనే ఆందోళన ప్రతి ఇంట్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ఉన్న కుటుంబాల్లో భయం మరింత ఎక్కువగా కనిపిస్తోంది.



06

# మట్టిలో మాణిక్యం

పేదింటిలో పుట్టి మట్టిలో మాణిక్యంలా మెరిసి సిఐఎసచవతీతీచఫ్‌లో ఉద్యోగం సాధించిన పాత సారపాకకు చెందిన యువతి చెలికాని సునీత. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాల లోనే చదువు కొని తల్లిదండ్రులకు మొదటి సంతానంగా ఉన్న ఆమె ఉన్నత చదువులు చదువుతున్న సమయంలోనే పేదరికం నుండి తన తల్లిదండ్రులను ఉన్నతంగా చూడాలని ఆశయంతో ప్రతి తరగతిలోనూ మెరుగైన ప్రతిభను సాధిస్తూ వచ్చింది.

బూర్గంపహాడ్ మహా




02

## ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై రవి

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను చాక చక్యంగా పట్టుకొని, విచారణ చేసి, సదరు వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి, వారిని జైలుకు పంపించడంలో కీలకంగా వ్యవహరించిన జూలూరు పాడు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవిని ఉత్తమ సేవ ప్రశంస పత్రం వరించింది.

జూలూరుపాడు, మహా



08

# సారపాకలో ఇసుక దందా

## జిల్లా కలెక్టర్, ఎస్పీ సీరియస్

### గోదావరిలోకి ట్రాక్టర్లు వెళ్ళకుండా.. కంచెలు

అక్రమ ఇసుకదందాపై జిల్లా అధికారులు సీరియస్ గా నజర్ వేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాక పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. గోదావరి నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా స్థానిక తహసీల్దార్ ఆధ్వర్యంలో నదికి వెళ్లే దారులకు అడ్డంగా పోల్స్ ఏర్పాటు చేసి, ఇనుప తీగలతో కంచె వేయించారు.

బూర్గంపహాడ్ మహా



09

# టికెట్ ఫ్లీజ్..!

- పోటీకి మొదలైన దరఖాస్తులు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ సిపిఐ బిజెపి కార్యాలయాలు పోటీదారులతో కళకళ

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడం, మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల షెడ్యూలు వెలువడనున్నదని ప్రచారం జరగడంతో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్ లలో, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు క్యూ కడుతున్నారు.

భద్రాద్రి బ్యూరో, మహా

# ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై రవి

## అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు





**జూలూరుపాడు, మహా:** ప్రభుత్వ నిషేధిత గంజాయి ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని, విచారణ చేసి, సదరు వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి, వారిని జైలుకు పంపించడంలో కీలకంగా వ్యవహరించిన జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి ని ఉత్తమ సేవ ప్రశంస పత్రం వరించింది. భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతులు మీదుగా సోమవారం ఎస్సై బి రవి ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులకు శిక్షపడే విధంగా కృషి చేసిన ఎస్సై బి రవిని ఎస్పీ అభినందించారు. ఎస్పీ చేతులు మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్న సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాదావత్ రవి కి ఉన్నతాధికారులు, సహ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# పులి కలకలం!





**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో పులులు సంచరించినట్లు వచ్చిన సమాచారంతో ప్రజలు తీవ్ర భయాందోళనలో జీవిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన పశువులపై దాడి ఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామ చివరలోని ఓ ఇంటి పక్కన సోడెం నాగేశ్వరరావుకు చెందిన ఆవుపై దాడి జరగగా, దూడను చంపి అడవిలోకి ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఘటన స్థలంలో పులి పంజాలను పోలిన పాదముద్రలు కనిపించడంతో ఇది పులి దాడి అయ్యే అవకాశం ఉందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దాడి జరిగిన తీరును చూసినవారు ఇది సాధారణ అడవి జంతువు పని కాదని చెబుతున్నారు.

### భయం గుప్పెట్లో గ్రామస్తులు

ఈ ఘటన తర్వాత కావడిగుండ్ల గ్రామంలో భయం పాతుకుపోయింది. బయటకు రావడానికి ప్రజలు వెనుకంజ వేస్తున్నారు. పశువులకే ఇలా జరిగితే, మనుషులపై దాడి జరిగితే పరిస్థితి ఏమవుతుంది? అనే ఆందోళన ప్రతి ఇంట్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ఉన్న కుటుంబాల్లో భయం మరింత ఎక్కువగా కనిపిస్తోంది.

### పాత ఘటనలు గుర్తుకొస్తున్నాయి

గ్రామానికి సమీపంలో అడవి ప్రాంతం ఉండటంతో అడవి జంతువుల సంచారం కొత్త విషయం కాదని స్థానికులు చెబుతున్నారు. గతంలో అశ్వారావుపేట పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరించిందన్న వదంతులు రావడం, అనంతరం పట్టణ నడిబొడ్డులో చుక్కల దుప్పి వీధుల్లో పరుగులు తీయడం వంటి ఘటనలు ప్రజలకు ఇంకా గుర్తున్నాయి. ఇప్పుడు కావడిగుండ్లలో చోటుచేసుకున్న ఘటన ఆ భయాలను మళ్లీ గుర్తుకు తెచ్చింది.

### అటవీ శాఖ స్పందన కోసం ఎదురుచూపు

ఇంత తీవ్రంగా భయం నెలకొన్నప్పటికీ, అటవీ శాఖ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. సంఘటన స్థలాన్ని పరిశీలించి నిజానిజాలు తేల్చాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు. పులులేనా? లేక మరేదైనా అడవి జంతువులా? అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని, ప్రజలకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### భద్రతే ప్రధానమంటున్న ప్రజలు

గ్రామంలో పులుల సంచారం ఉంటే వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని, కెమెరా ట్రాప్?లు ఏర్పాటు చేయాలని, రాత్రివేళ గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. రైతులు, పశువుల కాపరుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం కావడిగుండ్ల గ్రామంలో భయం తప్ప భరోసా కనిపించడం లేదు. అడవి నుంచి జనావాసాల వైపు వస్తున్న ప్రమాదాన్ని ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**మహా దుమ్ముగూడెం:** భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలోని పలు కార్యక్రమంలో మంగళవారం విస్తృత పర్యటన చేశారు. ముందుగా ఆయన బండిరేవు గ్రామంలోని మరణించిన బండి రమేష్, బోడ మల్లయ్య పార్థివ దేహాలకు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఇటీవల కాలంలో మృతి చెందిన తంతరపల్లి నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నగరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబ సభ్యులకు తెల్లం వెంకట్రావు సిఫారసుతో మంజూరైన 15 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో



దుమ్ముగూడెం మాజీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మట్ట శివాజీ కుంజ శ్రీనివాసరావు కెల్లా శేఖర్ తోట రమేష్ మోతుకూరి శ్రీకాంత్ జెట్టి రామకృష్ణ సంతి సేవాదళ్ డివిజన్ అధ్యక్షులు పిలక వెంకటరమణ రెడ్డి మండల అధ్యక్షులు కొమ్ము రంజిత్ సర్పంచులు వెంకటేశ్వరరావు సుబ్బారావు తులసమ్మ విజయకుమారి రవివర్మ జయరావు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
21-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మహా పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ



**పినపాక, మహా:** పినపాక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ మహా పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మీడియా రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని మెరుపు వేగంతో వార్తలు అందిస్తూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న మహా పత్రిక దినదినాభివృద్ధి చెంది మరిన్ని సేవలందించాలని తహశీల్దార్ ఆకాం క్షించారు. మహా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికే యులకు , వీక్షకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహా పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆరచవతీతీచం కొత్త దామోదర్ గౌడ్ పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**దమ్మపేట ,మహా:** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో, ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరం గా అలంకరించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకలు నిర్వహించగా, అనంతరం ప్రత్యేక పూజలు, హారతులతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో 102 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వాసవి మాత మూల విరాట్ కు పోకూరి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారులు పోకూరి కృష్ణ ప్రసాద్, మల్లికార్జున గుప్తా లు లక్ష రూపాయల విలువైన వెండి కిరీటం ,వెండి వస్తువులు ఆలయ కమిటీ కీ అందజేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల , టౌన్ అధ్యక్షులు పసుమర్తి రాంభద్రం, ధారా ప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, ధారా యుగంధర్, దారా మల్లికార్జున రావు, లక్ష్మి నారాయణ,ప్రదీప్, పోసి, వినోద్, సురేష్, కొలిశెట్టి ప్రదీప్ జగదీష్, పుల్లారావు, సాయిరాం, వెంకటేశ్వరరావు, దారా తాత రావు తదితరులు పాల్గొన్నారు.



# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**సత్తుపల్లి,మహా:** హైదరాబాదులో జనవరి 25 నుండి 28 వరకు జరగనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి కోరారు. మంగళవారం కాకర్లపల్లి గ్రామంలో ఐద్వా బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజిరి జ్యోతి మాట్లాడుతూ ఈనెల 25 న జరిగే బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమాజంలో వరకట్నం, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా మహిళల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచాలన్నారు. మద్యం అమ్మకాలపై నియంత్రణ కేరళ తరహాలో సమయపాలన ఉండాలన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ. 2500 పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ బెజవాడ కృష్ణవేణి, ఆంగోతి చిట్టెమ్మ, షేక్ జాన్బీ, కుమారి, లక్ష్మి, ఫరీదా, జయమ్మ, నాగమణి, దుర్గా, సావిత్రి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా బాటతో విద్యుత్ సమస్యలు పరిష్కారం

**నేలకొండపల్లి, మహా:** విద్యుత్ సమస్యల పరిష్కారం కు ప్రజాబాట కార్యక్రమం ను ప్రవేశపెట్టారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మంగళవారం విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం ను నిర్వహించారు. పలు సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసు కెళ్లగా.. వాటి పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు...నాణ్యమైన విద్యుత్ ను




అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. దీని వలన్న ప్రతీ ఇంట్లో విద్యుత్ వెలుగులు వస్తున్నాయని అన్నారు. ప్రజాబాట కార్యక్రమం ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు గుగులోత్ వెంకటి, రావెళ్ల జ్యోతిబసు, రావెళ్ల వెంకటేశ్వరరాఉ, మాలోత్ అయోధ్య,వల్లాల కృష్ణ. జాలా కృష్ణ, రమణరెడ్డి, బొమ్మ సత్యం. జంగాల నాగేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది సత్యానారాయణరెడ్డి, రామకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.



# మంగాపురంలో డ్రైనేజీ పనులు

**నేలకొండపల్లి, మహా:** మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో డ్రైనేజీ కాలువలు మరుగు నీటితో నిండిపోయి, దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమలు, ఈగలు,ఇతర క్రిమి కీటకాలు పెరిగి, వ్యాధులు ప్రబలుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తక్షణమే స్పందించి, సర్పంచ్ అశోకా రాణి ( రాధా కృష్ణమూర్తి ) కాలువలను శుభ్రపరచారు. దీంతో గ్రామంలో విధులని శుభ్రంగా ఉండటంతో, గ్రామ ప్రజలు సర్పంచ్ ను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ దిరావత్ రాధాకృష్ణమూర్తి, భూక్య బుడక నాయక్, భూక్య గోబ్రియా, నాయక్, భూక్య సితియా నాయక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ మండల అధ్యక్షుడుగా ఉసికల రమేష్

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి అనంతారం గ్రామానికి చెందిన యువ నాయకుడు ఉసికల రమేష్ ను జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ పార్టీ వైరా ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ వేముల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కూకట్ పల్లి కార్యాలయంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్ సమక్షంలో ఈ ఎంపిక జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల పార్టీ బాధ్యతను అప్పగించిన భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ వేముల కార్తీక్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కట్ల రామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీ అధిష్టానం ఆదేశానుసారం నడుచుకుంటూ, వివక్షలకు తావివ్వకుండా, పార్టీ



కార్యకర్తలను సమన్వయం చేస్తూ, పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. త్వరలోనే మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల బరిలో జనసేన పార్టీ తరపున అభ్యర్థులు పోటీలో తలపడనున్నట్లు తెలిపారు.



# సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

**నేలకొండపల్లి, మహా:** సమాచార హక్కు చట్టం పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని చట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత పెండింగ్ లో ఉన్న 17 వేల కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాల వారీగా పర్యటించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 15 జిల్లాలో కేసులు పెండింగ్ లు లేకుండా చేసినట్లు తెలిపారు. చట్టం ఆదేశాలను తప్పకుండా అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు. అధికారులు పారదర్శకంగా పని 'చేసేందుకు చట్టం ను ఉపయోగించుకోవాలని సూచించారు. సమాచారం అడిగిన నెల రోజులలోనే సమాచారం అందించాలని ఆదేశించారు. సమాచారం ఇవ్వటంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. సమాచార చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.. ఆర్టీఐ ద్వారా వ్యక్తిగతం మినహా అన్ని సమాచారాలు ఇవ్వాల్సిందేన్నారు. చట్టం అందరికి ఒక్కటేనని అన్నారు. అక్కడక్కడ కొంత మంది బ్లాక్ మెయిల్ చేసి ఉండవచ్చు కానీ...అధికారులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. వాస్తవాలు ఇవ్వటానికి ఎందుకు భయపడాలని అన్నారు. ప్రభుత్వం చట్టం ను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార హక్కు చట్టం పై విశ్వాసం పెంచేలా పని చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరకు చట్టం ను వినియోగించుకోవాలని...అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటి సభ్యులు జిల్లా శంకర్, అగ్రి కల్చరల్ సోసైటీ సలహాదారులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, చిర్రా రవి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ ఉద్యమంకు కమ్యూనిస్టుల మద్దతు



**నేలకొండపల్లి, మహా:** సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని...అందు కోసం జరిగే ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సిద్ధార్థ యోగ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... వ్యవసాయం లో మార్పులు రావాలని కోరారు. గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు, హస్పిటల్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు. సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువుల ను నిరోధించాలని సూచించారు. చిన్నజీయర్ స్వామి లౌకిక ఆలోచనలు వున్న వ్యక్తి అన్నారు. తాను ఈ కార్యక్రమం కు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చునని... కానీ వాటిని నేను లెక్క చేయనన్నారు. తాను చివర వరకు కమ్యూనిస్టుగానే ఉంటానని అన్నారు. సుఫలా యాత్ర కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ. శ్రీనివాస్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్. బాలిన కృష్ణంరాజు, పోలంపల్లి, నారాయణ, కనకబండి సీతారాములు, పి.శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట కృష్ణయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతి పంపు ఏర్పాటు



**పినపాక, మహా:** కరక గూడెం మండలం మదన్న ఆదివాసి గ్రామాన్ని మంగళవారం హైకోర్టు న్యాయవాది పైడిపల్లి చైతన్య సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో భద్రాద్రి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన చైతన్య తన తాతయ్య పేరున పైడిపల్లి వెంకట కృష్ణయ్య ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన చేతి పంపు ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం హైకోర్టు న్యాయవాది పైడిపల్లి చైతన్య మాట్లాడుతూ..మహర్షి సేవా సంస్థ నిర్వహకులు తోలెం శ్రీనివాసరావు ద్వారా మదన్న గూడెం గ్రామంలో పర్యటించి వారి పరిస్థితులు ప్రత్యేకంగా చూసిచలించడం జరిగిందన్నారు.ఆ గ్రామంలో త్రాగునీటి సమస్య ఉండడంతో మూడు రోజులు శ్రమించి బోర్ వెల్ వేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్దమనుషులు బడిశ లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, గణేష్, లింగయ్య, ఉంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రుడు అనుగ్రహంతోనే సుఫలా యాత్ర

**నేలకొండపల్లి, మహా:** అందరికి ఆరోగ్యం... భూమికి, రైతులకు, సమాజం కోసమే సుఫలా యాత్ర ను చేపట్టినట్లు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని సిద్దార్థ యోగ. విద్యాలయంలో మంగళవారం పాదయాత్ర ను ప్రారంభించారు. తొలుత –' జరిగిన సభలో ఆయన మాట్లాడారు... రామచంద్రుడు అనుగ్రహం తోనే " నేలకొండపల్లి నుంచే సఫలా యాత్ర ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ఎలాంటి రాజకీయాలు, స్వప్రయోజనాలు లేవన్నారు. సుఫలా అయినా భూమిని నిస్పలంగా చేసే ప్రయత్నాన్ని మనమే మార్చుకోవాలని అన్నారు. మనందరిని పోషించే భూమి ని రెండు, మూడు పంటలు పండిస్తే తాగటానికి కూడ నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అత్యాస ఉంటే సమూల నాశనమే అన్నారు. మానవులు ఆలోచన చెడితే జీవితమంతా విషమే అన్నారు. మనిషికి కావాల్సిన వాటిని అందిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గాలిని, నీటిని, నేల ను మనిషి పాడుచేస్తున్నాడని అన్నారు. 250 ఏళ్ల కు పూర్వమే ప్రకృతి పై దాడి జరుగుతుందని అన్నారు. ప్రతీ







వస్తువులో మానవుడు ఉన్నాడని అన్నారు. ప్రకృతి బాగున్నప్పుడే మనిషి బాగుంటాడన్నారు. మనిషి ఒంటరి జీవికాదని...సంఘజీవి అన్నారు. సర్వ సేవ చేసినప్పుడే మాదవ సేవ చేసినట్లు అన్నారు. మాదవ సేవగా సర్వ ప్రాణి సేవ అన్నారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే మంచి భూమి, మంచి నీరు ఇవ్వాలని అన్నారు. రైతులకు, భూమి కి సమాజం కు క్షేమం,కలగాలనే ఉద్దేశ్యంతో సుఫలా యాత్ర ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రకృతి, గోవులను, భూమాత ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వాటిని నాశనం చేసి.. మన తరాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని..కుటుంబాలు బాగుండాలని అందుకు సుఫలా యాత్ర ను చేపట్టినట్లు తెలిపారు.

యోగ విద్యాలయం నుంచి... రామదాసు మందిరం వరకు పాదయాత్ర.. "సిద్ధార యోగ విద్యాలయం నుంచి రామదాసు ధ్యాన మందిరం వరకు ' సుఫలా యాత్ర ను నిర్వహించారు. ఆయన వెంట పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రామదాసు మందిరం లో ఘనంగా స్వాగతం పలికారు. మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. రామదాసు కాంస్య విగ్రహాంకు నివాళులు అర్పించారు. అనంతరం ఆడిటోరియం లో ప్రసంగించారు. 100 ధాన్య రకాలను ప్రదర్శించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు. పండ్ల ను ప్రదర్శించారు. గోవుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్, సీపీఐ జాతీయ నాయుకులు కె. నారాయణ, నల్లమల్ల వెంకటేశ్వరరావు, డాక్టర్.కె.వై.రామచంద్రరావు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, వ్యవసాయ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో క్షుద్ర పూజలు




**మహా,దుమ్ముగూడెం:** తన పంట పొలంలో క్షుద్ర పూజలు చేసి నన్ను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారంటూ రైతు మంగళవారం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు సంబంధించి వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అడవిరామారం గ్రామానికి చెందిన సున్నం వీరభద్రం అనే రైతు పొలంలో గత సంవత్సరం నుంచి ఈ జనవరి నెల వరకు 3 సార్లు గుర్తు తెలియని వ్యక్తులు నా పంట పొలంలో క్షుద్ర పూజలు చేసి నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గతంలో కూడా భూ వివాదం కారణంగా నా భూమి కావాలని గొడవ చేశారని అప్పటి సీఐ లు ఉన్నప్పుడు భూమి వివాదంలో సరిహద్దులు పెట్టడం జరిగిందని, అయినా మరల వారు వివాదాలు సృష్టిస్తూ బెదిరింపులు గురిచేస్తున్నారని కక్ష సాధింపులో నా పంట పొలంలో క్షుద్ర పూజలు చేస్తున్నారని రైతు సున్నం వీరభద్రం ఆరోపిస్తూ సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు కోరారు.

## ఐటిసి, ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**జూలూరుపాడు, మహా:** మండలంలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశం తోటి ఐటిసి, ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కు 35 మంది హాజరుకాగా, అందులో 15 మంది ఎంపికైనట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ తాళ్లూరి రవి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవి మాట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో స్కిల్స్ నేర్చుకొని, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.



# కొత్త పరిశ్రమలు రావాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కార్పొరేషన్ ఏర్పాటు నేపథ్యంలో



కొత్త పరిశ్రమలు రావాలని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కొత్తగూడెం కార్పొరేషన్ సమగ్రంగా అభివృద్ధి జరగాలని త్వరలో కార్పొరేషన్ ఏర్పాటుపై త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కొత్తగూడెం సిటిజన్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి దయానందరావు, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూస పాటి శ్రీనివాస్, 1969 తెలంగాణ ఉద్యమ కారుల సంఘం నాయకులు వి.శాంతిరాం, శ్రావణ బోయిన నరసయ్య , గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు గిరిశం, సీనియర్ న్యాయవాది ఎంఏ రజాక్ తదితరులు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయంలో కొత్తగూడెం సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడారు. చుట్టూ అనేక పరిశ్రమలు, సింగరేణి కాలరీస్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలను కలిగి ఉన్న కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పడుతున్నందువలన కొత్తగూడెం పాల్వంచ సమగ్ర అభివృద్ధి కొరకు భవిష్యత్తు ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కమిటీ నాయకులు మల్లెల రామనాథం, సయ్యద్ రషీద్, కాకెల్లి సైమన్, బొమ్మెర శ్రీనివాస్, గుండా రమేష్, చిప్పా రాంప్రసాద్, అపరబాలు అల్లి శంకర్, గోద రమేష్, సూరం వరప్రసాద్, పి.సురేందర్, భూక్యబిక్కులాల్, తమ్మళ్ల జోసెఫ్, మహిళా నాయకురాళ్లు మల్లెల ఉషారాణి, బడికెల పుష్పలత, కొదురుపాక మీనాక్షి, కే.మునీల, ఆకునూరి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. పాల్వంచ కేఎలచవతీతీచర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే "ఎరైవ్ – ఎలైవ్–2026" అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. హెల్మెట్ వినియోగం సీటు బెల్ట్ ప్రాధాన్యత డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్?ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి, హనీ ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, మోటారు వాహనాల అధికారి వెంకట రమణ, కళాశాల చైర్మన్ నాగమణి, డైరెక్టర్ సిద్దార్థ్ రెడ్డి, పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై సుమన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం

**బూర్గంపహాడ్ మహా:** పేదింటిలో పుట్టి మట్టిలో మాణిక్యంలా మెరిసి సిఐఎసచవతీతీచఫ్ లో ఉద్యోగం సాధించిన పాత సారపాక కు చెందిన యువతి చెలికాని సునీత. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని తల్లిదండ్రులకు మొదటి సంతానంగా ఉన్న ఆమె ఉన్నత చదువులు చదువుతున్న సమయంలోనే పేదరికం నుండి తన తల్లిదండ్రులను ఉన్నతంగా చూడాలని ఆశయంతో ప్రతి తరగతిలోనూ మెరుగైన ప్రతిభను సాధిస్తూ వచ్చింది.ఎన్నో అవమానాలకు గురై అవమానాల నుంచి ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదువుకుంటున్న సమయంలో తండ్రి చనిపోవడం, పెళ్లి చేసుకోవడం భర్త వదిలేసి వెళ్లడం తన జీవితంలో మరింత బాధని కసిని పెంచాయి. పట్టుదల, ఏదైనా సాధించాలనే లక్ష్యం తో ముందుకు సాగింది.పుట్టిన కూతురు ఒకపక్క కుటుంబ భారం ఇబ్బందిగా మారడం తో అవే కష్టాలు అవే అవమానాలు ఎదురైనా మొక్కవోని విశ్వాసంతో తల్లి, తమ్ముడి ప్రోత్సాహంతో కష్టపడి చదివి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం సాధించింది.దళిత మహిళగా సిఐఎసచవతీతీచఫ్ లో ఉద్యోగం సాధించడం తో ఆ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన దళిత మహిళ సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం పట్ల పాత సారపాక వాసులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఉద్యోగం సాధించాలంటే కష్టాలు పేదరికం అడ్డుకావని నిరూపించిన ఆమెను గ్రామస్తులంతా అభినందించారు.



## అవమానాలను సోపానాలుగా మార్చుకున్న: సునీత

నేను పడిన అవమానాలను సోపానాలుగా మార్చుకొని ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో తనకున్న పేదరికాన్ని , కష్టాలను పక్కనపెట్టి మొక్కవోని ధైర్యంతో కష్టపడి చదివి తన తల్లి, తమ్ముడి ప్రోత్సాహంతో ఈ ఉద్యోగం సాధించానని ఆమె అన్నారు. అవమానించిన విషయాన్ని గుర్తుంచుకొని వారి వద్దే గౌరవం పొందాలి అనే ఆలోచన తోనే తాను కష్టపడి చదివానని పొగడ్తలను మరిచిపోయి ఏదైనా సాధించి జీవితంలో ఆదర్శంగా నిలవాలని కష్టపడ్డానని తెలిపారు. ఉన్నత చదువులు చదవాలంటే పేదరికం అడ్డు కాదని ఉన్నత ఆశయం లక్ష్య సాధన ఉంటే సరిపోతుందని అన్నారు.

# రోడ్డు గోతులు. .గ్రావెల్‌తో మరమ్మతులు

**మహా, దుమ్ముగూడెం:** మండల పరిధిలోని అచ్యుతాపురం పంచాయతీలోని ప్రధాన సమస్య అయినటువంటి రోడ్డు నిర్మాణం సంబంధించిన మరమ్మతులు సర్పంచ్ కుర్సం రవి కల్వర్టు గోతులను పూడ్చే పనులను ప్రారంభించి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మండల కేంద్రం నుంచి ప్రధాన కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఉన్నటువంటి ఈ రహదారికి రోడ్డు నిర్మాణం లేక అనేక ఇబ్బందులు గురవుతున్న గ్రామస్తులు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న రోడ్డు నిర్మాణం మాత్రం ప్రారంభం కి నోచుకోవడం లేదు. ఎమ్మెల్యే హామీతో రోడ్డు నిర్మాణం ప్రారంభించిన ఆది శిలా పథకం ప్రారంభ దశలోనే ఉండడంతో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో గ్రామానికి ప్రధాన సమస్య అయినటువంటి రోడ్డుకి గ్రావెల్ తో ముందుగా రోడ్డుకి మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించుకొని ఆ పనులను చేపట్టారు. గ్రామానికి మొండి సమస్య అయినటువం రోడ్డు నిర్మాణం గురించి సర్పంచ్ దగ్గరుండి పనులు చేపట్టడంతో పలువురు ఆయనను అభినందిస్తున్నారు.





# పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**కారేపల్లి, మహా:** విద్యార్థులు పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు మంగళవారం కారేపల్లి మండలం గేటు కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో హెచచవతీతీచం టి.వెంకటరమణ అధ్యక్షతన కామేపల్లి కారేపల్లి మంవిద్యార్థిను లకు కెరియర్ గైడెన్స్ మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎయిర్పోర్ట్ అథారిటీ ఏజీఎం వెంకన్న మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయి ఎదగడానికి పదవ తరగతి తొలిమెట్టున్నారు. పదవ తరగతి అనంతరం విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. పరీక్షల సమయం వచ్చిందని ఎలాంటి ఆందోళన చెందకుండా పాఠ్యాంశాల పునర్చరణ చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాములు, ఉపాధ్యాయులు నెహ్రూ , భాస్కరరావు, తులసీదాస్ , ఇస్లావత్ హచ్యా నాయక్, బాలు, సక్రాం, బానోత్ మోహన్ నాయక్ ,కనకదుర్గ, ప్రమీల, కళ్యాణి, ద్రౌపతి,మోహన్ ,పాల్గొన్నారు.





# సమాచార హక్కు చట్టం అవినీతిపై బ్రహ్మాస్త్రం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సమాచార హక్కు చట్టం అవినీతిపై బ్రహ్మాస్త్రం అని సమాచార హక్కు సంరక్షణ చట్టం రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ అన్నారు. సమాచార శాఖ కార్యాలయంలో మంగళవారం సమాచార శాఖ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి చేతుల మీదుగా నూతన సంవత్సర 2006 "సమాచార హక్కు సంరక్షణ చట్టం–2005" క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు సంరక్షణ చట్టం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పనుల్లో పారదర్శకతకు ఈ చట్టం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. సామాన్య పౌరులకు చట్టం పట్ల అవగాహన కల్పించేందుకు చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు సేవాగుణం అలవర్చుకోవాలని అన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం–2005 నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారం అందించేలా అధికారులు బాధ్యత వహించాలని కోరారు. పారదర్శక పాలన కోసం తమ కమిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమపాఠశాలలను సందర్శించిన ఐటిడిఏ పి.ఓ.రాహుల్



**దమ్మపేట ,మహా:** మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను మంగళవారం ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ సందర్శించారు. ముందుగా పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాల ను సందర్శించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయాలు కలిగిస్తున్నారని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. చలిగాలులు విపరీతంగా వీస్తున్న కారణంగా ,తెల్లవారుజామున సమయంలో మంచు కురుస్తున్న సందర్భంలో గిరిజన విద్యార్థులు అనారోగ్యంతో బాధపడకూడదని విద్యార్థుల కు చలి రగ్గులు ,స్వెట్టర్ లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల తో కలిసి హాకీ క్రీడను ఆడారు. దగ్గరలో ఉన్న పెద్దగొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను కూడా ఆయన సందర్శించారు. బాలికలు పదిలో మంచి ఫలితాలు సాదించే విదంగా ఉపాద్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు మంచి వసతి సమయాను కూలంగా మెనూ ప్రకారము భోజనము అందించడమే కాక అన్ని కాలాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి చలి పెరుగుతున్నందున విద్యార్థుల ఆరోగ్య స్థితిగతు లను సంబంధిత హెచచవతీతీచం వార్డెన్ గమనిస్తూ ఉండాలని, రాత్రిపూట పిల్లలు ఎవరు బయటకు రాకుండా చూడాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు ఘడియలు దగ్గర పడుతున్నందున ఉదయం, రాత్రిపూట స్టడీ అవర్స్ జరుగుతూ ఉండాలని, సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ పరీక్షలు దగ్గర పడుతున్నందున తప్పనిసరిగా విద్యార్థులు బాగా చదవాలని, సబ్జెక్టులలో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులకు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లలు ఎవరు ఇండ్లకు వెళ్లకుండా చూడాలని, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వెంటనే వారిని తీసుకొని రావాలని అన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఎక్కువ శాతం పిల్లలతోటే గడపాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాకీ క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏటీడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, పార్కలగండి హెచచవతీతీచం రవి, పెద్దగొల్లగూడెం హెచ్ .ఎం. చంద్రకళ ,వార్డెన్ భాస్కర్ ,బాలికల వార్డెన్ వాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్య గిరిజన పిల్లల భవిష్యత్తుకు మార్గం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సాధారణ కార్యకలాపాలు మౌలిక వసతులు విద్యా ప్రమాణాలు విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై అధికారులను అడిగి సమగ్రంగా తెలుసుకున్నారు. పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యా అవసరాలు పాఠ్యపుస్తకాల లభ్యత బోధనా విధానాలు అకాడమిక్ సపోర్ట్ వ్యవస్థపై జిల్లా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు. విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, విద్యా వనరులు అందిస్తామని తెలిపారు. గిరిజన విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాఠశాలలోని క్రీడా మైదానం అభివృద్ధి క్రీడా పరికరాల లభ్యత విద్యార్థుల శారీరక ఆరోగ్యం క్రీడల ద్వారా క్రమశిక్షణ పెంపొందించే అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. అనంతరం పాఠశాల మెస్?ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తగిన పోషకాహారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించిన కలెక్టర్ అంతర్గత రహదారులు గుంతలమయంగా ఉన్న విషయాన్ని గమనించి వాటి అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సన్నిహితంగా మమేకమై గిరిజన పిల్లల అభ్యుదయానికి తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని తెలిపారు. విద్యనే ఆయుధంగా చేసుకొని గిరిజన విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** త్వరలో జరగబోయే మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ అన్నారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఆర్?ఓలు ఏఆర్?ఓలకు మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఆర్?ఓలు, ఏఆర్?ఓల విధులు బాధ్యతలను విస్తృతంగా వివరించారు. నోటీసుల జారీ నుంచి ప్రారంభించి నామినేషన్ల స్వీకరణ నామినేషన్ల పరిశీలన పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం ఎన్నికల గుర్తుల కేటాయింపు విధానం బ్యాలెట్ పేపర్ల ముద్రణ పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ పోలింగ్ స్టేషన్ల పరిశీలన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల నిర్వహణలో పూర్తి అవగాహన కలిగి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులు సూచించారు. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఉపయోగించే ఫారాలపై ముఖ్యంగా నామినేషన్ ఫారాల భర్తీ విధానం జాగ్రత్తలు తదితర అంశాలను ట్రైనింగ్ అడిషనల్ నోడల్ అధికారి పి.సాయి కృష్ణ వివరించారు. అలాగే గత ఎన్నికల సమయంలో ఎదురైన అనుభవాలు సమస్యలు వాటి పరిష్కారాలపై ఎంపీడీవో శ్రీనివాస్ వివరించారు. శిక్షణలో ప్రత్యేకంగా బ్యాలెట్ పేపర్లు పోలింగ్ బాక్స్?ల ద్వారా నిర్వహించే పురపాలక ఎన్నికల సమయంలో ప్రిసైడింగ్ అధికారులు తమ విధుల్లో అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని వార్డుల వారీ పోలింగ్ కేంద్రాలను సమగ్రంగా పర్యవేక్షించి ఎన్నికల ప్రతి దశను నియమాలకు అనుగుణంగా నిర్వహించవలసిన విధానాన్ని అధికారులు హైలైట్ చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఆర్ఓలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

# భవనాల నిర్మాణానికి భూసేకరణ చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఉపాధి విస్తరణ లక్ష్యంగా భవనాల నిర్మాణం కొరకు భూసేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల(ఎస్?హెచ్?జీలు) బలోపేతం, గ్రామీణ జీవనోపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా చేపట్టనున్న వివిధ భవనాల నిర్మాణాలు, భూమి సేకరణ, భూ పరిపాలన అంశాలపై మంగళవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో ఎస్?హెచ్?జీ ఫెడరేషన్ భవనాల నిర్మాణానికి 200 చదరపు గజాల విస్తీర్ణంలో అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఈ భవనాలు పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడతాయని తెలిపారు. అవసరమైతే అదనపు భవనాల నిర్మాణానికి కూడా స్థల సేకరణ చేపట్టాలని సూచించారు. మండల కేంద్రాల్లో మండల సమాఖ్య (మండల సమైక్య) భవనాల నిర్మాణానికి అల్లాపల్లి, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కరకగూడెం మండలాల్లో 400 చదరపు గజాల విస్తీర్ణంలో భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తహసీల్దార్లకు స్థల కేటాయింపుకు సంబంధించి తక్షణమే దరఖాస్తు చేయాలని తెలిపారు. చంద్రుగొండ, ఇల్లందు, ములకలపల్లి, ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట మండలాల్లో ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి 450 చదరపు గజాల విస్తీర్ణంలో భూమి సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ గోదాములు వర్షాకాలంలో ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడానికి దోహదపడతాయని అన్నారు.

FOLLOW: @ANNTELUGU
21-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## సిఎంకప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**దమ్మపేట ,మహా :** మండల పరిదిలోని పార్కలగండి ఏహెచ్ ఎస్ పాఠశాల లో సి.ఎం. కప్ క్రీడలను అశ్వారావుపేట శాసన సబ్యులు జారె ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. గ్రామ పంచాయతీ లలో నిర్వహించే ఈ క్రీడలకు పార్కలగండి సర్పంచ్ సుశీల ,మార్కెట్ యార్డు చైర్ పర్సన్ వాసం రాణి ,మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మీ ,పార్కలగండి హెచ్ ఎం రవికుమార్ ,పిఇటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన మెలుకువలు



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ విలువ ఆధారిత ఆహార ఉత్పతుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ వారి సహకారం తో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ, ఇతర ఆహార పదార్దాల విలువ జోడింపు పదార్దాల ఎగుమతుల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. టి. భరత్ మాట్లాడుతూ ఇది మన రైతులకు ఒక సువర్ణ అవకాశం గా భావించాలని ఎగుమతులకు అనుకూలంగా ఉండే రకాలను అందించాలని అన్నారు.అనంతరం సుఖేష్ రైతులు వారి ఆహార పదార్థాలు, విలువ ఆధారిత పదార్థాలు ఎగుమతి కొరకు కావాల్సిన సర్టిఫికేషన్ ప్రాసెస్ దానికి అయ్యే ఖర్చుల గురించి అదే విధంగా ఎలాంటి పదార్థాలు ఎగుమతి చేయవచ్చు వాటి ఎగుమతులకు సంబంధించిన నాణ్యత ప్రమాణాల గురించి రైతులకు వివరించారు. ఏడిఏ తాతారావు మాట్లాడుతూ రైతులు మన ప్రాంతంలో వరి అలాగే ఇతర అటవీ పదార్థాలు ఎగుమతులపై దృష్టి సారించాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి శివ, రైతులు పాల్గొన్నారు.

## సారపాకలో ఇసుక దందా

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాక పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. గోదావరి నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా స్థానిక తహసీల్దార్ ఆధ్వర్యంలో నదికి వెళ్లే దారులకు అడ్డంగా పోల్స్ ఏర్పాటు చేసి, ఇనుప తీగలతో కంచె వేయించారు. పోలీస్ నిఘా: ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీస్ యంత్రాంగం పకడ్బందీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ప్రజల భాగస్వామ్యం: "ప్రజలే పోలీసులు – ప్రజలే రెవెన్యూ" అనే నినాదంతో స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అక్రమ రవాణా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేస్తున్నారు. సాంకేతికత వినియోగం: స్థానిక యువత గూగుల్ జిపియస్ ద్వారా అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను జియో–ట్యాగింగ్ ఆధారాలతో సహా ఉన్నతాధికారులకు పంపిస్తూ అప్రమత్తం చేస్తున్నారు.



# సింగరేణి ఆస్తులపై కన్నేసిన రేవంత్ రెడ్డి

- బావమరిది సృజన్ రెడ్డికి అక్రమ బొగ్గు గనుల టెండర్ల కేటాయింపు
- సింగరేణి కంపెనీని రక్షించుకోవాలి
- నేడు సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా
- హాజరుకానున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు
- నిరసన కార్యక్రమానికి గులాబీ బృందం తరలి రావాలి
- బీఆరచవతీతీచస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు








**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి ఆస్తులను కాజేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆయన అన్నదమ్ములు, బావ బామ్మర్దులు కన్నేశారని దీనిలో భాగంగానే రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి అక్రమ బొగ్గు గనుల టెండర్ల కేటాయింపు జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆరచవతీతీచస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆరోపిస్తూ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. రేవంత్ బావమరిది సృజన్ రెడ్డికి అక్రమ బొగ్గు గనుల టెండర్ల కేటాయింపుపై కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు బుధవారం బిఆరచవతీతీచస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ధర్నాను జయప్రదం చేసేందుకు పినపాక, అశ్వరావుపేట, భద్రాచలం, కొత్తగూడెం నియోజకవర్గాలలోని నాయకులు కార్యకర్తలు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ గుద్దకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇల్లందు నియోజకవర్గం వారు ఇల్లందులో ధర్నా చేయాలని సూచించారు. ప్రజా పాలన పేరుతో రేవంత్ రెడ్డి తన అన్నదమ్ములకు, బావబామ్మర్దులకు తెలంగాణ ప్రజల సొమ్మును దోచి పెట్టేందుకు కంకణం కట్టుకున్నాడని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి రానని ముందే తెలుసుకొని రేవంత్ ఇటువంటి బరితెగింపు పనులకు శ్రీకారం చుట్టాడని మండిపడ్డారు. బీఆరచవతీతీచస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆనాడు చావు అంచుల వరకు వెళ్లి తన ప్రాణాల్ని పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణ ఈ రోజున ఇలా గద్దలు, రాబందుల లాంటి కాంగ్రెస్ పాలు కావడం నిజంగా దురదృష్టకరం అన్నారు. ఒక సింగరేణి గడ్డ బిడ్డగా ప్రతి ఒక్కరు కదిలి వచ్చి సింగరేణి గడ్డమీద బిఆరచవతీతీచస్ పార్టీ సత్తాను ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుచిచూపి ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్, భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, అశ్వరావుపేట నాయకులు తాటి వెంకటేశ్వర్లు హాజరవుతారని పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమానికి మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, టీబీజీకేఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆరచవతీతీచస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విజ్ఞప్తి చేశారు.




# టికెట్ ఫ్లీజ్..!



**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడం, మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల షెడ్యూలు వెలువడనున్నదని ప్రచారం జరగడంతో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్ లలో, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు క్యూ కడుతున్నారు. తమకే టికెట్ కేటాయించాలని పోటీ దారులు నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆయా పార్టీల ప్రధాన నాయకుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఆశావాహుల నుండి ఆయా పార్టీల నాయకులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఒక్కో పార్టీ నుండి పోటీ దారులు ప్రతీవార్డు, డివిజన్ నుంచి కనీసం ముగ్గురు, నలుగురు టికెట్ల కోసం పోటీపడుతుండటంతో అభ్యర్థుల ఎంపిక సీనియర్ నేతలకు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారుతోంది. మేయర్, మున్సిపల్ చైర్పర్సన్ పదవి గెలవాలంటే కీలకమైన కౌన్సిలర్, కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపికనే కీలకమని భావిస్తున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపిక పట్ల ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విజయం సాధిస్తారనే అభ్యర్థులనే ఎంపిక చేస్తూ పోటీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉంది. ఇదే తరహాలో సిపిఐ, బీఆరఎస్, బీజేపీలోనూ ఆశావహులు అత్యధికంగానే పోటీ పడుతున్నారు. మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి తమ సత్తాచా టాలని కాంగ్రెస్, సిపిఐ, బీఆరఎస్, బీజేపీలు తమ అభ్యర్థుల ఎంపికను సిరియస్ గా తీసుకుంటున్నాయి. క్రమశిక్షణ, ప్రజలతో మమేకమై పనిచేస్తున్న వారికి టికెట్లు కేటాయించి గెలిపించుకునేందుకు ఆయా పార్టీల ముఖ్యనేతలు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నారు. బీఫామ్ ఇచ్చాక గెలిచి, అధికార పార్టీలోకి వెళ్లకుండా, పార్టీకి విధేయుడుగా ఉండే వారినే ఎంపిక చేసేలా వార్డులు, డివిజన్ల వారీగా ఆశావహుల జాబితా వడపోస్తున్నారు.

### మేయర్ కి సైతం అధిక పోటీ..

కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ కలిపి కార్పొరేషన్ గా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే మేయర్ పదవికి పోటీ ఎక్కువగానే కనిపిస్తుంది. మేయర్ సీటు ఎస్టి జనరల్ కావడంతో ప్రముఖుల పేర్లు వినబడుతున్నాయి. డాక్టర్లు, ఆయా పార్టీల నాయకులు సైతం మేయర్ పీఠంపై కన్నేశారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో భద్రాద్రి జిల్లా కేంద్రంతో పాటు ఇల్లెందు, అశ్వరావుపేటలో రాజకీయ వేడెక్కింది.



## మాజీ మంత్రి కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సందీప్ రెడ్డి

**పినపాక,మహా:** హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర బీఆరఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు , సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావుని మంగళవారం బిఆర ఎస్ పార్టీ యువ నేత యాంపాటి సందీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## కొత్తపల్లి పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు





**మహా దుమ్ముగూడెం:** మండల పరిధిలోని కొత్తపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కొత్తపల్లి క్లస్టర్ లెవెల్ ' సీఎం కప్ ' క్రీడ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండో ఎడిషన్ పోటీలలో కొత్తపల్లి క్లస్టర్ పరిధిలోని తొమ్మిది పంచాయతీల క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోనే క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులలోని నైపుణ్యతను బయటకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పలు రంగాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఏ విభాగంలో రాణించేవారు ఆ విభాగంలో ముందుకు పోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచఎం పి. నరసింహారావు, ఎమ్మార్వో అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్, ఎంఈఓ సమ్మయ్య, ఎంపీఓ వీరారెడ్డి, సెక్రెటరీ నాగేంద్రబాబు, పాఠశాల వార్డెన్ బాబురావు, పిడి హరికృష్ణ , బాబు ,పిఈటి గంగరాజు ,సర్పంచులు దుర్గమ్మ ,అర్జున్ ,అశ్విని, నాగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్‌గా బిజ్జా కోటేశ్వరరావు నియామకం




SINGARENI COAL MINES LABOUR UNION
Regd. No. 2064
Affiliated to INTUC & INMF

Dr. D. SANJEEVA REDDY - Ex MP (RS)
President, All India INTUC

Date: 20-0

APPOINTMENT ORDER

We hereby appoint Mr. Bijja Koteswar Rao, EP Ope
Vice-President, Sathupalli Area, Singareni Coal Mines Labou
(INTUC).

This appointment is effective immediately. He is entrusted
responsibility of actively participating in trade union
strengthening the union, and maintaining cordial relationships
the workers and the management.

Yours fai

**సత్తుపల్లి, జనవరి 20: మహా:** సత్తుపల్లి ఏరియా సింగరేణి గనుల లేబర్ యూనియన్ అధికార ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ గా బిజ్జా కోటేశ్వరరావు ను నియమిస్తూ ఆ యూనియన్ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియాలో యూనియన్ బలోపేతం చేయడానికి, కార్మిక హక్కుల సాధనలో క్రియాశీలక పాత్ర పోషించడానికి యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే విధంగా బిజ్జా కోటేశ్వరరావు ను వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు అన్నివేళలా అందుబాటులో ఉండి కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లే బాధ్యత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో కార్మిక యూనియన్ లోని కీలక బాధ్యతలు అప్పగించినందుకు యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రత ప్రమాణాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ లో వైస్ ప్రెసిడెంట్ నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అధ్యక్షులు జి. సంజీవరెడ్డి, సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## భాగ్యనగర్ తండాలో పాలకవర్గ సమావేశం



**కారేపల్లి , మహా:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో మంగళవారం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోరెండు రోజుల క్రితం నిర్వహించిన గ్రామ సభలో ప్రతిపాదించిన గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజా అవసరాల గుణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్, ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.